



# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం 20 జనవరి 2026 - పేజీలు 10




ప్రజా సమస్యల అర్జీల పరిష్కారానికి

## ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ సోమవారం నిర్వహించిన రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్య లతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవె న్యూ అధికారి ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ప్రజల నుంచి 96 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కా రానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయా లని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించా లన్నారు. జిల్లా అధికారులు అర్జీలను

వివరాలు 2 లో

## అత్యున్నత నివాస నగరంగా తీర్చిదిద్దడమే

# ప్రథమ లక్ష్యం

- కోర్ట్ కేసులు, ఆర్టీఐ దరఖాస్తులపై నిర్దేశిత గడువులోనే చర్యలు
- ప్రతి రోజూ సమీక్షా, ఆకస్మికంగా తనిఖీలుంటాయి
- అధికారుల సమీక్షలో నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా, నగరాన్ని అత్యున్నత నివాస నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని నగర

2 లో



నరసరావుపేట నియోజకవర్గంలో

## విద్యుత్ ఆధునీకరణకు నిధులు కేటాయించాలి

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గంలో విద్యుత్ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు తక్షణమే నిధులు కేటాయించాలని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కోరారు. సోమవారం మధ్యా హ్నం అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం అడ్డరోడ్డులోని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి అతిది గృహంలో ఆయన ను మర్యాదపూర్వకంగా కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసరావుపేట నియోజక వర్గంలో అధిక శాతం ప్రజలు

2 లో



గణతంత్ర వేడుకలకు

## సిద్ధం కావాలి

**జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గణతంత్ర వేడుకలకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. 77వ గణతంత్ర వేడుకలపై సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి గణతంత్ర వేడుకలు తుళ్లూరు మండలం రాయిపూడిలో జరుగుతున్నాయని అన్నారు. ఈ వేడుకలు విజయవంతంగా

2 లో

# పి.జి.ఆర్.ఎస్‌కు 195 వినతులు



- సమస్యల సత్వర పరిష్కారానికి 4 కౌంటర్లు ఏర్పాటు
- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో 195 వినతులు అందాయి. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలితో కలసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ప్రజల నుంచి సోమవారం అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ క్లినిక్ లో వస్తున్న అర్జీలను పరిశీలించారు. పి.జి.ఆర్.ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో అందిన వినతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రెవిన్యూ క్లినిక్ లో అందిన విన్నపాలను పరిశీలించారు. రెవెన్యూ క్లినిక్ కు నాలుగు కౌంటర్ లు ఏర్పాటు చేశారు.

వివరాలు 2 లో

23తో ముగియనున్న

## ప్లాట్ల క్రమబద్ధీకరణ

- 23తో ముగియనున్న ప్లాట్ల క్రమబద్ధీకరణ
- అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలి
- నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

2 లో



## అత్యున్నత నివాస నగరంగా
# తీర్చిదిద్దడమే ప్రథమ లక్ష్యం




మొదటి పేజీ తరువాయి

కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందితో కౌన్సిల్ సమావేశ మందిరంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగర పాలక సంస్థ ప్రతి అంశంలో రోల్ మోడల్ గా ఉండేలా సమిష్టిగా కృషి చేద్దామన్నారు. ప్రధానంగా కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని తమ దృష్టికి వచ్చిందని, తాము ఇక నుండి ప్రతి రోజు ఆకస్మికంగా తనిఖీ చేస్తామన్నారు. అధికారులు కూడా రొటీన్ గా కాకుండా స్మార్ట్ గా విధులు నిర్వహించాలని సూచించారు. వారంలో ప్రతి రోజు ఒక్కో సెక్షన్ సమీక్షా సమావేశం జరుగుతుందన్నారు. సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, అధికారులు తప్పనిసరిగా అనుమతితో కూడిన సెలవునే తీసుకోవాలని, విభాగాధిపతి నిరంతర సమీక్షలు చేయాలన్నారు. కోర్ట్ కేసులు, ఆర్టీఐ దరఖాస్తులను నిర్దేశిత గడువు మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిఎంసిలో నూరు శాతం ఈ-ఆఫీస్ ద్వారానే ఫైల్స్ రావాలన్నారు. రెవెన్యూ సిబ్బంది నూరు శాతం పన్ను వసూళ్లకు కార్యాచరణ సిద్దం చేసుకోవాలని, అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు పన్ను వసూళ్లపై అధిక దృష్టిసారించాలని ఆదేశించారు. పట్టణ ప్రణాళిక విభాగంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ఎక్కడా అనధికార కట్టడాలు జరగడానికి వీలు లేదని, బిపిఎస్, ఎల్ఆర్ఎస్ లపై సిటి ప్లానర్ సమీక్షించుకోవాలన్నారు. ప్రతి అధికారి, సిబ్బంది, కార్యదర్శులు నిర్దేశిత జాబ్ చార్ట్ మేరకు ప్రజా సేవలు అందించాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండేవారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో రాజీ ఉండదని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, ఈఈ సుందర్రామిరెడ్డి, మేనేజర్ బాలాజీ బాష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల అర్జీల పరిష్కారానికి
# ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి

మొదటిపేజీ తరువాయి

సకాలంలో పరిష్కరించాలని ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాల న్నారు. అర్జీదారులతో మాట్లా డాలని పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేం దుకు చర్యలు తీసుకోవాలన్నారు.





## నరసరావుపేట నియోజకవర్గంలో విద్యుత్ ఆధునీకరణకు నిధులు కేటాయించాలి



మొదటి పేజీ తరువాయి

వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, రైతులకు సరైన విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల సాగు పనులు తీవ్రంగా ప్రభావితమవు తున్నాయని మంత్రికి వివరించారు. వ్యవ సాయానికి అవసరమైన విద్యుత్ కనెక్షన్లను వేగవంతంగా మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించా లని కోరారు. కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా మాత్రమే అందుబాటులో ఉండటంతో రైతులు మోటార్లు నడపలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అందువల్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో త్రీఫేస్ విద్యుత్ సరఫరా ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు, సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పట్టణం మరియు గ్రామీణ ప్రాంతా ల్లో తరచూ జరుగుతున్న విద్యుత్ అంతరాయాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, విద్యుత్ పంపిణీ వ్యవస్థను ఆధునీకరించడంతో పాటు కొత్త లైన్లు, అండర్ గ్రౌండ్ కేబులింగ్ వంటి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, నరసరావుపేట నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని, దశలవారీగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచా రం.నియోజకవర్గంలో రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, సంబంధిత అధికారు లతో సమన్వయం చేసుకుని సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తామని మంత్రి పేర్కొన్నట్లు తెలి పారు. కార్యక్రమం లో టీడీపీ నాయకులు మన్నాన్ షరీఫ్, కడియాల తాండవ కృష్ణ, గాడిపర్తి సురేష్, అట్లూరి కోటేశ్వరరావు, రాయల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలకు
# సిద్ధం కావాలి

మొదటి పేజీ తరువాయి

నిర్వహించుటకు అందరు అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. సిఆర్ డిఎ, శాఖల ప్రధాన కార్యాలయాలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆయా శాఖలకు సూచించిన మేరకు శాఖల అభివృద్ధిని తెలియజేసే శకటాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. తాగు నీరు, పారిశుధ్యం పక్కా ఉండాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి. విజయ లక్ష్మి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# పి.జి.ఆర్.ఎస్‌కు 195 వినతులు

మొదటి పేజీ తరువాయి

మొదటి కౌంటర్లో కొత్త డి పట్టా మంజూరు, డి పట్టాదారుని పేరు రెవెన్యూ రికార్డులలో నమోదు చేయుట, ప్రభుత్వ, ప్రైవేటు భూముల ఆక్రమణ, నిషేధిత భూములు 22 (ఏ) నుండి తొలగించుట, కొత్త ఇండ్ల స్థలము పట్టాకు అర్జీలు స్వీకరించారు. రెండవ కౌంటర్లో భూ సేకరణ సమస్యలు, సి.ఆర్.డి.ఏ సమస్యలు, అర్బన్ ల్యాండ్ సీలింగ్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిహారం, పౌర సరఫరాలకు సంబంధించిన అంశాలు, ఎఫ్ఎంసి, కులం, పుట్టిన తేదీ, మరణ ధ్రువీకరణ పత్రాలు తదితర సర్టిఫికెట్లకు, మీ సేవకు సంబంధించినవి అర్జీలు స్వీకరించారు. మూడవ కౌంటర్లో సుమోటో సవరణలు, ప్రైవేటు భూముల వివరాలు రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయుట, కొరిలేషన్ సవరణలు, ఆర్ఓఆర్ సమస్యలు, సివిల్ తగాదాలు, భూమి మార్పిడి - వ్యవసాయం నుండి వ్యవసాయేతర అంశాలకు సంబంధించిన వివరాలను తీసుకున్నారు. నాలుగవ కౌంటర్లో రీసర్వే సమస్యలు, సర్వే సబ్ డివిజన్ మరియు ఎఫ్ లైన్ హద్దులకు, ఇతర సర్వే సమస్యలకు సంబంధించిన అంశాలు స్వీకరించారు.



**పి.జి.ఆర్.ఎస్‌లో అందిన కొన్ని ఆర్జీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి**

వట్టిచెరుకూరు మండలం చదుల్లమూడి గ్రామానికి చెందిన చిలుకూరి గోపినాథ్ అర్జీని సమర్పిస్తూ తన వ్యవసాయ భూమి దేవదాయ శాఖ భూమిగా నమోదు అయిందని, విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు. గుంటూరు తూర్పు మండలం కొత్తపేటకు చెందిన కుర్రాల వెంకట రమణ వినతి పత్రం సమర్పిస్తూ ఏపీ టిడ్కో గృహం కోసం చెక్కును నగర పాలక సంస్థకు అందజేశానని, ఇప్పటి వరకూ గృహం మంజూరు చేయలేదని తెలిపారు. తెనాలి మండలం పెదరావూరు గ్రామానికి చెందిన నిమ్మగడ్డ శివరామ కృష్ణ అర్జిని సమర్పిస్తూ తన భూమి 22(ఏ) లో నమోదై ఉందని, దానిని తొలగించి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి. విజయ లక్ష్మి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు .

## 23తో ముగియనున్న
# ప్లాట్ల క్రమబద్ధీకరణ

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో జూన్ 30, 2025 లోపు ఏర్పాటైన అనధికార, అక్రమ లే ఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం జి.ఓ.ఎం ఎస్.నెంబర్.134, ఎం.ఎ, యు డి, తేదీ: 26-07-2025 ద్వారా అవకాశం కల్పించిందని, దరఖాస్తు గడువు ఈ నెల 23తో ముగియనున్నదని, అర్హత కలిగిన ప్లాటు కొనుగోలుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్ణీత గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని, లేకుంటే క్రమబద్ధీకరణ చేయబడని ప్లాట్లకు జిఎంసి నుండి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవని, చట్టపరంగాను చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. అలాగే నిర్దేశిత అనుమతి లేకుండా, అనుమతి పొందిన ప్లానుకు భిన్నంగా ఈ ఏడాది ఆగస్ట్ 31వ తేదీలోపు నిర్మించిన భవనాలను బిపిఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకొనే అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఎంఎస్ నం.225 జారీ చేసిందని, నగర ప్రజలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే అనుమతి లేని లే అవుట్స్ లిస్టు, ప్లాన్ లేకుండా అనధికారికంగా చేసున్ననిర్మాణాల జాబితా తమ దగ్గర ఉన్నదని, వారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# త్రాగునీటి రిజర్వాయర్లు, పరిసరాలను 2 రోజుల్లో క్లిన్ చేయాలి

## అధికారులను ఆదేశించిన నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలోని త్రాగునీటి రిజర్వాయర్లు, పరిసరాలను 2 రోజుల్లో పరిశుభ్రం చేయాలని, త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం నల్ల చెరువు రిజర్వాయర్ ని పరిశీలించి, రిజర్వాయర్ పరిధిలో ఎన్ని ఇళ్లకు సరఫరా అవుతుంది, సిబ్బంది, ట్యాంకర్లు, క్లోరినేషన్, రిజర్వాయర్ల కెపాసిటి, వివరాలు అడిగి తెలుసుకొని, రిజర్వాయర్ పరిసరాలు, సంప్ అపరిశుభ్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్రాగునీటి సరఫరాకి అధిక ప్రాధాన్యత ఇస్తామని, ప్రతి రిజర్వాయర్లను తమ పర్యటనల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తామన్నారు. ప్రతి ఎమినిటి కార్యదర్శి ప్రతి రోజు తమ పరిధిలో క్లోరిన్ శ్యాంపిల్స్ తీసి గూగుల్ స్ప్రెడ్ షీట్ ద్వారా వివరాలు అప్ లోడ్ చేయాలన్నారు. ఎక్కడైనా కలుషిత నీటి సరఫరా జరిగితే కార్యదర్శితో పాటు పర్యవేక్షణ అధికారులు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. వాల్వ్ ఆపరేటర్లు ఏ ప్రాంతానికి ఎంత సమయం సరఫరా ఇస్తుంది రిజిస్టర్ మెయిన్టైన్ చేయాలన్నారు. అనంతరం రామనామక్షేత్రం, నల్లచెరువు రోడ్, జిటి రోడ్ ల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. రోడ్ల మీద దంపింగ్ చేయడానికి వీలు లేదని, ప్రతి రోజు ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం చేయాలన్నారు. రోడ్ల మీద వ్యర్ధాలు వేసే వారిపై అపరాధ రుసుం విధించాలన్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు కార్మికులు, కార్యదర్శుల హాజరు ఆన్ లైన్ ద్వారా తమకు అందించాలని సిఎంఓహెచ్ ని ఆదేశించారు. ఏటుకూరు రోడ్ లోని సెకండరి ట్రాన్సిస్ట్ పాయింట్ ని పరిశీలించి, వ్యర్ధాల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్మి, క్లస్టర్ కంపోస్ట్ ఎరువుల తయారీపై వివరాలను అందించాలన్నారు. నల్ల చెరువు ట్రాక్ లో వాకర్స్ కోరిక మేరకు ట్రాక్ ని పరిశీలించి, ట్రాక్ అభివృద్ధి పనులపై డిఈఈ సమగ్ర నివేదిక అందించాలన్నారు. పర్యటనలో సిటీ ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, ఈఈ వేణుగోపాల్, డిసిపి సూరజ్ కుమార్, డిఈఈ శ్రీనివాస్, ఎస్ఎస్ రాజేష్, ఆర్ఓ రెహమాన్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాలల క్రికెట్ జట్టుకు వాగ్దేవి డిగ్రీ కాలేజీ విద్యార్థి ఎంపిక



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పురుషుల క్రికెట్ జట్టు ఎంపక పోటీలు జనవరి 11, 12 తేదీలలో యూనివర్సిటీ క్రీడా ప్రాంగణం నందు జరిగినవి. ఈ జట్టు ఎంపికకు యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నారని, మా వాగ్దేవి డిగ్రీ కాలేజీ విద్యార్థి రాజావారపు వెంకట సుబ్బారావు మంచి ప్రతిభ కనబిచి యూనివర్సిటీ సౌత్ జోన్ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ విశేష విజయం ఆయన కఠిన సాధన, క్రమశిక్షణ మరియు నిరంతర కృషికి నిదర్శనం. సౌత్ జోన్ స్థాయిలో ఎంపిక కావడం విద్యార్థికి మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు మరియు మా కళాశాలకూ గొప్ప గౌరవాన్ని తీసుకువచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ జనవరి 27 నుండి ఫిబ్రవరి 3 వ తేదీ వరకు మైసూర్ లోని జెఎస్ఎస్ టెక్నికల్ యూనివర్సిటీ నందు జరుగుతుంది. ఈ టోర్నమెంట్ కు మా వాగ్దేవి డిగ్రీ కాలేజీ విద్యార్థి రాజావారపు వెంకట సుబ్బారావు యూనివర్సిటీ టీం తరఫున ఆడతాడని కళాశాల సెక్రటరీ ఉ కరెస్పాం డంట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సంద ర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల చైర్మన్ కాట్ల రామ కోటేశ్వరరావు, కళాశాల డైరెక్టర్స్ ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూదా సురేష్ బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, ఫిజికల్ డైరెక్టర్ డా. రాజా మెర్సిన్, అధ్యాపకులు మరియు సిబ్బంది అభినందించారు.

# మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ తిరుణాళ్ళకు విస్తృత ఏర్పాట్లు

**- నరసరావుపేట సుందరీకరణకు రూ.50 లక్షల నిధులు మంజూరు - డివైడర్ల పెయింటింగ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే అరవింద్ బాబు**



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వారి వార్షిక తిరుణాళ్ళ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 15వ తేదీన జరుగనున్న నేపథ్యంలో నరసరావుపేట పట్టణంలో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్టు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. తిరుణాళ్ళకు విచ్చేసే లక్షలాది భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు నరసరావుపేట పట్టణంలో సుందరీకరణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.50 లక్షల నిధులు మంజూరు చేసినట్లు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. నరసరావుపేట పట్టణంలో తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణానికి రు 2.10 లక్షలు, తిరుణాళ్ల రోజున పట్టణంలో చలివేంద్రా ల ఏర్పాటుకు రు. 0.99 లక్షలు, నరసరావుపేట పట్టణంలో తాత్కాలిక విద్యుత్ దీపాలంకరణ సెంట్రల్ లైటింగ్ కొరకు రు 19.90 లక్షలు, నరసరావుపేట పట్టణంలోని శివుని బొమ్మకు పెయింటింగ్ విద్యుత్ దీపాలంకరణకు రూ 2.40 లక్షలు, నరసరావుపేట పట్టణంలోని ప్రధాన రహదారులలో గల రోడ్డు డివైడర్లకు పెయింట్ కొరకు రు 19 లక్షలు, నరసరావుపేట పట్టణం మరియు నరసరావుపేట నుండి కోటప్పకొండ వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరు వైపులా ఉన్న పిచ్చి మొక్కలు చెట్లు కొమ్మలు తొలగించేందుకు రూ 0.92 లక్షలు మొత్తం రూ 50 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదవాడ అరవింద బాబు తెలిపారు. సోమవారం ఉదయం పట్టణంలోని ప్రధాన రహదారుల్లో రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్లకు పెయింటింగ్ పనులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటప్పకొండ తిరుణాళ్లకు రాష్ట్రవ్యాప్తంగా పేరు పొందిన మహోత్సవమని, గత సంవత్సరం సుమా రు 25 లక్షల మంది భక్తులు తిరుణాళ్ళకు హాజరు య్యారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున భద్రత, రవాణా, పారిశు ద్ధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల అధికారులు సమన్వ యంతో పనిచేసి తిరుణాలను విజయవంతం చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలు, పార్కింగ్ సదుపాయా లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పట్టణ సుందరీకరణ పనులతో పాటు ఆలయ పరిసరాల్లోనూ పరిశుభ్రత చర్యలు ముమ్మరం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాసిరెడ్డి రవి, గాడిపర్తి సురేష్, మున్సిపల్ డి ఈ మహమ్మద్ రఫీ, ఏ ఈ ధనలక్ష్మి, కనకం కిషోర్ నాయుడు, జనసేన వీర మహిళ సుబ్బమ్మ, శ్రీకాంత్, అట్లూరి కోటేశ్వరరావు, బల్లేపల్లి ఆనంద్, కనకం వీరేంద్ర, నాగరాజు, నిర్మల, నర్సి రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరం




**పెదకూరపాడు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. 59 ఎద్దులు,350 సూది గేదలకు నట్ట నివారణ ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందించామని డాక్టర్ శివకుమారి తెలిపారు.జనవరి 10 నుంచి 30వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు కొల్లి బ్రహ్మారెడ్డి,కల్లం సుందర్ రామిరెడ్డి,వైద్య సిబ్బంది చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు రూ. 200 మున్సిపల్ కులాయి కనెక్షన్లు ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ




**వినుకొండ మేజర్ న్యూస్ :** సుపరిపాలనలో భాగంగా వినుకొండ మున్సిపాలిటీలో పేదలకు రూ.200 కి మంచినీటి కుళాయి కనెక్షన్ల పథకం ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా పట్టణంలోని 30వ వార్డ్ సంజయ్ గాంధీ నగర్ లో పేదలకు రూ. 200 తాగునీటి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయగా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. పట్టణంలోని 32 వార్డుల్లో 220 కనెక్షన్లు పేదల ఇండ్లకు రూ.200 ఇవ్వటం జరిగిందని, లబ్దిదారుడు చెల్లించాల్సిన రూ. 200 కులాయి కనెక్షన్ ఫీజును శివశక్తి ఫౌండేషన్ చెల్లించడం అభినందనీయమని అన్నారు. గత వైసిపి పాలనలో పేదలు ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వాలంటే 10500 వసూలు చేసే వారిని, పట్టణంలో పేదలు కుళాయి కనెక్షన్ ఫీజు చెల్లించలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాము వినుకొండ మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు రూ. 200 కుళాయి కనెక్షన్లు ఇచ్చి ఆదుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



# వైసీపీ కార్యాలయం నందు యోగి వేమారెడ్డి జయంతి వేడుకలు

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** పట్టణంలోని వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో యోగి వేమారెడ్డి జయంతి వేడుకలు పట్టణ వైసీపీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొండవీటి రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లోకసాని అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ మండల కన్వీనర్స్ మాదాల కిరణ్ కుమార్,చింతా సుబ్బారెడ్డి ,వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లోకసాని అంజి రెడ్డి, కానాల శ్రీనివాసరెడ్డి,గున్నం రెడ్డి పెద్ద రమణారెడ్డి,ముత్యం ఉమామహేశ్వర్ రెడ్డి,ఈపూరి సంజీవరెడ్డి, గాదె నర్సిరెడ్డి, కేసరి శ్రీనివాస్ రెడ్డి,పుణ్యాల చంద్ర రెడ్డి,పోచమల్ల కొండలు, కామిరెడ్డి కృష్ణారెడ్డి,తాడిపత్రి నర్సిరెడ్డి,సయ్యద్ సుభాని, చిట్టి బోయిన నరసింహారావు యాదవ్, బేగ్ యాసిన్, ఈర్ల శివ, పుణ్యాల వీరారెడ్డి పాల్గొనడం జరిగింది.

# 48 గంటల్లో ప్రతి అర్జీ పరిష్కారం అవ్వాలి




- సమస్య పరిష్కారానికి ముందు, తర్వాత ఫోటోలు తీసి కమిషనర్‌కి నివేదించాలి
- ప్రతి అర్జీని సంబంధిత విభాగాధిపతులే పర్యవేక్షించాలి
- నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్, కాల్ సెంటర్ కి అందే ఫిర్యాదులను కేటగిరిలుగా వేరు చేసి, 24, 48 గంటల్లోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఆయా అర్జీలను విభాగాధిపతే నేరుగా పరిశీలించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కాల్ సెంటర్, పిజిఆర్ఎస్ రిజిస్ట్రేషన్ కౌంటర్లను కమిషనర్ పరిశీలించి, కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అర్జీలను తీసుకున్నారు. పిజిఆర్ఎస్ లో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తెస్తే త్వరగా పరిష్కారమవుతా యనే ఆశతో వస్తారని, అందుకు తగిన విధంగా పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. కమిషనర్ తొలుత కాల్ సెంటర్, పిజిఆర్ఎస్ రిజిస్ట్రేషన్ కౌంటర్లను పరిశీలించి అర్జీలను తప్పనిసరిగా ఆన్ లైన్ చేయాలన్నారు. కాల్ సెంటర్ ద్వారా అందే ఫిర్యాదులపై 24 గంటల్లోగా పరిష్కారం చేసి, ముందు, తర్వాత ఫోటోలతో ఫిర్యాదుదారునికి, కమిషనర్ చాంబర్ కి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొన్న కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీల పరిష్కారం తూతూ మంత్రంగా చేస్తే సహించబోమన్నారు. ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపాలని, చేయలేకుంటే తగు వివరాలతో ఫిర్యాదికి ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. నిర్దేశిత గడువు మేరకు పరిష్కారం చేయాలని, బియాండ్ ఎస్ఎల్ఏ నిర్వహించాలన్నారు. సోమవారం జరిగే కార్యక్రమానికి గత వారం అందిన ఫిర్యాదులు పరిష్కార నివేదికతో అధికారులు హాజరుకావాలన్నారు. ప్రతి విభాగంలో పిజిఆర్ఎస్, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీల పరిష్కారంపై విభాగాధిపతులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 26 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 9, ఇంజినీరింగ్ విభాగం 7, రెవెన్యూ విభాగం 5, ప్రజారోగ్య విభాగం 3, అకౌంట్స్ విభాగానికి సంబంధించి 2 ఫిర్యాదు అందాయన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఈఈ సుందర్రామిరెడ్డి, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయ - మహిళకు రాష్ట్రపతి భవన్ నుంచి ఆహ్వానం

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గణ తంత్ర దినోత్సవం సందర్భముగా రాష్ట్రపతితో ఎట్ హెూమ్ ప్రోగ్రామ్ లో పాల్గొనటానికి అత్తోట గ్రామము కొల్లిపర మండలం కి చెందినటువంటి ఎర్రు స్వాతికి ఆహ్వానం అందింది ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తూ 2016 నుంచి ప్రకృతి వ్యవసాయం చేస్తూ వివిధ రకాల దేశీ వరి రకాలు భర్తతో కలిసి 20 ఎకరాలు ప్రకృతి వ్యవసాయ విధానాలు పూర్తిగా పాటిస్తూ ఎటువంటి ఎరువులు పురుగుమందులు వాడకుండా రసాయన రహిత వ్యవసాయం చేస్తున్న ఈ మహిళకు ఈ అరుదైన గౌరవం లభించడం పట్ల సోమవారం గౌరవ జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయా స్వాతి నీ అభినందించా రు. ఈ కార్యక్రమంలో. జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి ప్రాజెక్ట్ డైరెక్టర్ గ్రామీణాభివృద్ధి సంస్థ విజయలక్ష్మి, జిల్లా ప్రాజెక్టు అధికారి రాజకుమారి, ఎర్రు స్వాతిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కళాకారులకు సన్మానం

తెదేపా సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో నిర్వహణ





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** సమాజమే దేవాలయం.. పేద ప్రజలే నా దేవుళ్ళని నమ్మి వారికి సేవ చేస్తూనే రాష్ట్రాభివృద్ధికి పాటుపడి తెలుగు వారి ఆత్మ గౌరవానికి నందమూరి తారక రామారావు ప్రతీకగా నిలిచారని ఉషోదయ కళాపరిషత్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది పిన్నమనేని పాములయ్య పేర్కొన్నారు.ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా శివ గణేష్ సెంట్ హౌస్ ప్రాంగణంలో తెదేపా సాంస్కృతిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు కొండ్రు హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెదేపా ను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ఎన్టీఆర్ ఆదర్శ ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచారని కొనియాడారు. తెదేపా సాంస్కృతిక విభాగం సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కొండ్రు హనుమంతరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో కోలటం, చెక్క భజన, పద్య పాటల పోటీలు, బొమ్మలాటలు ఏక సాంఘిక, పౌరాణిక, ఏకపాత్రాభినయం పోటీలతో పాటు పలు సాంస్కృతిక సేవా చేస్తున్నామని ఈ అవకాశం కల్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెదేపా పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి, సీనియర్ న్యాయవాది పూజల వెంకటకోటయ్య, తెదేపా నాయకులు, సీనియర్ న్యాయవాది దిగ్గినేని బాపయ్య చౌదరి లు ప్రసంగించారు. అనంతరం ఎనిమిది మంది కళాకారులైన ఎం.రాంబాబు, జొన్నలగడ్డ రత్నారాజ్, బి.వి.లక్ష్మయ్య, ఈ.వి ప్రసాదరావు, కాటుమాల చంద్రరావు, సుభాని (ఉపాధ్యాయులు), బెహరా సాయి, సరికొండ రమాదేవి లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ సాంస్కృతి విభాగం అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు, మాతంగి సాంబశివరావు, కనుమూరి రామారావు, దావులూరి శ్రీనివాసరావు , ఆళ్ల సీతారామయ్య, పున్నారావు, గద్దె రామయ్య నోముల ప్రకాష్, మురళి తదితరులు పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి నిత్యావసరాలు అందజేత

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** కంకణాలపల్లి గ్రామం నందు అయ్యప్ప యూత్ (వెన్నదేవి) హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలైన కోటేశ్వరమ్మ అమల కుటుంబానికి మేము సైతం అనే కార్యక్రమంలో భాగంగా ఒక నెలకు సరిపోయే నిత్యవసర సరుకులను అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ ప్రతి నెల ఒక పేద కుటుంబానికి తమ వంతుగా మేము సైతం అనే పేరుతో పేదవారికి నిత్యవసర సరుకులు అందజేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, పేదవారు అయినప్పటికీ నైతిక విలువలు కలిగి, తమ కాళ్ళ మీద తాము నిలబడి కష్టం చేసుకుంటూ ఉన్న దానిలో సర్దుకుపోయే మంచి కుటుంబాలను మేము ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప యూత్ సభ్యులు సెల్వ కుమార్ కంటూ లక్ష్మయ్య శ్రీను ,ప్రసన్నకుమార్, హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్లలో పరిశుభ్రకరమైన వాతావరణం ఉండాలి

- నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :.** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్నక్యాంటీన్లలో పరిశుభ్రకరమైన వాతావరణం ఉంచేందుకు అక్షయపాత్ర, జిఎంసి సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. సోమవారం నల్లచెరువు మెయిన్ రోడ్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్ల పరిసరాలు పచ్చదనంతో ఉండేలా చర్యలు తీసుకోవాలని అక్షయపాత్ర, జిఎంసి సిబ్బంది ఆదేశించారు. నల్లచెరువు రోడ్ లోని క్యాంటీన్ లో ప్రజలతో మాట్లాడగా ఆహార నాణ్యత, రుచిపై సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఫ్లోర్, నీటి వసతి, లైట్లు వంటి మౌలిక వసతులకు సంబంధించి సమస్యలు రాకుండా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను, జిఎంసి నుండి కేటాయించ బడిన నోడల్ అధికారులను ఆదేశించారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలి: ఎంవిఐ రాఘవరావు




**తెనాలి, మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనాలను నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ తోట రాఘవరావు సూచించారు. వాహన వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్లు ఆయన పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం సుల్తానాబాద్ మార్కెట్ యార్డ్ నుండి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. రవాణా శాఖ అధికారులు, పట్టణానికి చెందిన పలువురు ద్విచక్ర వాహనదారులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవాణాశాఖ అధికారి రాఘవరావు మాట్లాడుతూ జాతీయ భద్రతా వారోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని లేనిపక్షంలో రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు అపాయం కలుగుతుందన్నారు. 2025 వ సంవత్సరంలో 894 రోడ్డు ప్రమాదాలు జరుగగా 335 మంది మరణించారని, 781 మంది క్షతగాత్రులు అయ్యారని తెలిపారు. అందులో 207 రోడ్డు ప్రమాదాలు కాగా 94 మంది మరణించగా, 218 మంది క్షతగాత్రులైనట్లు చెప్పారు. హెల్మెట్లు ధరించడం చట్టబద్ధం చేయాల్సిందిగా భారతం సుప్రీంకోర్టు ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఐ ఎస్ ఐ స్టాండర్డ్ కలిగిన హెల్మెట్లు వాడాలని అన్నారు. 1988 సెక్షన్ 129 వాటర్ వాహన చట్టం ప్రకారం ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ఇద్దరు హెల్మెట్ ధరించాలని అన్నారు. సెక్షన్ 138 మోటారు వాహన చట్టం ప్రకారం వాహన విక్రయ డీలర్లు వాహనాలను. అమ్మేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ కూడా ఇవ్వాలని అన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయ నుండి బయటపడవచ్చు అని కావున అందరూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శ్రీ టౌన్ ఎస్ఐ ప్రకాశరావు, ర వాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మురుగు నిల్వతో దుర్వాసన



పెదకూరపాడు మేయర్ న్యూస్ : అబ్బరాజుపాలెం గ్రామ పంచాయతీ పరిసర ప్రాంతాలు మురుగునీరుతో దర్శనమిస్తున్నాయని స్థానిక ప్రజలు ఆరోపించారు.సమీప ఎస్టీ కాలనీలో మురుగు నీరంతా ప్రధాన రహదారి చుట్టూ చేరి దుర్వాసన వెదజల్లుతుందని వాహనదారులు ప్రజలు తెలిపారు. మురుగు నిల్వల ద్వారా వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నామని అన్నారు.సంబంధిత శాఖ అధికారులు స్పందించి ముందుకు కదలని మురుగును పూడుక తీసి నీరు ముందుకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గ్రామ ప్రజలకు పశువుల పట్ల అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన డాక్టర్ కవిత



వినుకొండ మేజర్ న్యూస్: బొల్లాపల్లి మండలంలోని బొల్లాపల్లి గ్రామంలో పశు సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో పశువుల యొక్క ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా మండల పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ జి కవిత మరియు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమమును ఉద్దేశించి డాక్టర్ కవిత మాట్లాడుతూ గ్రామంలో 1449 మందులు పంపిణీ ఇవ్వడం జరిగిందని పశువులకు సంబంధించి ఎలాంటి వ్యాధులకు అయినా సరే చికిత్స నిమిత్తం మమ్మల్ని సంప్రదించిన యెడల మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఇలాంటి వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని డాక్టర్ కవిత తెలిపారు ఈ కార్యక్రమంలో ఊరి పెద్దలు ధూపాటి బాబు గుమ్మా వెంకన్న కందుల కోటేశ్వరరావు శిఖరామారావు మరియు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## జయం మనదే కార్యక్రమంలకు ఎంపికైన 26 మంది విద్యార్థులు

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** బెస్ట్ ఎస్ ఏ త్రీ మార్కుల ఆధారంగా జిల్లాలో 271 మంది బాలబాలికలను జయంమనదే కార్యక్రమం కింద ఎంపిక చేయగా, దుగ్గిరాల మండలం నుండి 26 మంది విద్యార్థులు ఎంపికైనట్లు అధికారులు తెలిపారు. రేవేంద్రపాడు జిల్లా పరిషత్తు నుండి 13 మంది,పెద కొండూరు జిల్లా పరిషత్ పాఠశాల నుండి ఐదుగురు ,పెదపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు దుగ్గిరాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు, జిల్లా పరిషత్.బాలుర ఉన్నత పాఠశాల నుండి ఒకరు ,పెనుమూలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఒకరు ఎంపికైనట్లు తెలిపారు . ఎంపికైన. విద్యార్థులకు ఈనెల 22 న గుంటూరు కలెక్టర్ కార్యాలయం నందు తగిన సూచనలు సలహాలు అందించనున్నట్లు దుగ్గిరాల మండల విద్యాశాఖ అధికారులు కే శ్రీనివాసరావు ,బి వెంకటకృష్ణారావులు తెలియజేశారు.

## వీరయ్య సేవలు మరువలేనివి



తాడికొండ మేజర్ న్యూస్: వైసిపి పార్టీకి కంబాల వీరయ్య సేవలు మరువలేనివి అని తాడికొండ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ గుంటూరు నగర డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రా బాబు అన్నారు. సోమవారం తాడికొండ నియోజకవర్గం ఫిరంగిపురం మండలం కండ్రిక గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకుడు కంబాల వీరయ్య దశదిన పెద్దకర్మకు హాజరై ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వీరయ్య కుటుంబ సభ్యులు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వైసీపీ పార్టీ అభివృద్ధికి వీరయ్య ఎనలేని సేవలు చేశాడని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫిరంగిపురం మండల అధ్యక్షుడు శివరామిరెడ్డి, జడ్పిటిసి కత్రినమ్మ సురేష్, మాజీ మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ బాపూజీ రెడ్డి, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**మాచవరం , మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు మండలంలోని ఎన్టీఆర్ విగ్రహాల వద్ద కూ టమి ప్రభుత్వం ఆధ్వర్యంలో, టిడిపి మండల తెలుగుదేశం పార్టీ, గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, రాష్ట్ర అగ్రి మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ యా మని రామారావు, టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ ఎడ్లపల్లి రామారావు అన్నారు. ఎంపీపీ కొక్కెర అంజమ్మ వీరస్వామి మాట్లాడుతూ టిడిపి పార్టీని స్థాపించి, నేటికీ రాష్ట్రంలో టిడిపి పార్టీ పరిపాల కొనసాగిస్తుందంటే ఎన్టీఆర్ కృషి వల్లనే అని ఆమె అన్నారు. మాచవరం టిడిపి సీనియర్ ఆర్యవైశ్య నాయకులు చిటిప్రోలు నరసింహారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పాలనలో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న వ్యక్తి, రెండు రూపాయలకి కిలో బియ్యం, పేదలకు గృహాలు అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందించి మండల పొందారు అన్నారు.మాచవరం బస్టాండ్ సెంటర్లోని మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలదండలు వేసి నివాళులర్పించారు, మొర్జంపాడు ఎన్టీఆర్ గ్రామ వద్ద, వేమవరం, కొత్తపాలెం, పిల్లోట్ల ,మల్లవోలు ఇంకా పలు గ్రామాల్లో విగ్రహాల వద్ద కార్యక్రమాలు నిర్వహించారు. పులిహోరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొక్కెర అంజమ్మ వీరస్వామి, మండల తెలుగు యువత షేక్. అస్సాన్వలి, టిడిపి సర్పంచులు ఎల్ శివ పార్వతి సాంబశివరావు, గుదే రామారావు, యామని రామారావు, పొందూరి నరసింహారావు, ఇన్చార్జి సర్పంచ్ నరేంద్ర, నియోజకవర్గ ఎస్టీ నాయకులు కావాటి కోటేశ్వరావు, టిడిపి సీనియర్ నాయకులు మాలపాటి మల్లయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఆనంద్ రావు, గల్లా నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ లు బొగ్గువరపు అంజయ్య, సిహెచ్ నరసింహారావు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కొల్లి కృష్ణమూర్తి, గుర్రం రామారావు, యలగాల నరసింహారావు, జక్క వాసు, బడుగుల శ్రీను ,ఎన్. శ్రీను, బి. సత్యనారాయణ రాజు, సాంబయ్య, మాజీ సర్పంచ్ చింతపల్లి జానీ భాష, దస్తగిరి, రామిరెడ్డి , మాజీ సర్పంచ్ షేక్ మాబ్ వలి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సిపి క్రియాశీలక కార్యకర్తలకు ఇన్సూరెన్స్ కవరేజ్



**తాడికొండ మేజర్ న్యూస్:** వైయస్సార్సిపి పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే కార్యకర్తలకు ఐడెంటిటీ కార్డుతో పాటు ఇన్సూరెన్స్ కవరేజ్ కూడా ఇస్తామని తాడికొండ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి గుంటూరు నగర డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు తెలియజేశారు. సోమవారం నాడు నియోజకవర్గంలోని కండ్రిక గ్రామములో వైసీపీ నాయకుడు కంబాల వీరయ్య పెద్ద కర్మకి హాజరై,ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో వైసీపీ పార్టీకి క్రియాశీలకంగా పనిచేసే కార్యకర్తలకు, కార్యకర్త ఫోటోతో పాటు ఒక ఐడి కార్డును అందజేస్తామన్నారు. పార్టీకి క్రియాశీలకంగా పనిచేసే కార్యకర్త యొక్క యోగక్షేమాలపై దృష్టి పెట్టి జగనన్న,ప్రతి కార్యకర్తకు ఉచిత ఇన్సూరెన్స్ కూడా అందజేస్తామని ఇది వారి కుటుంబ సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలియజేశారు. నియోజకవర్గంలో సుమారుగా 10,000 మంది పైన కార్యకర్తలు క్రియాశీలకంగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్నారని వారందరికీ ఇన్సూరెన్స్ కవరేజ్ తో కూడిన ఐడి కార్డులను త్వరలో అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేడు శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

## రాష్ట్ర పండుగగా అధికార ప్రకటనపై హర్షం



**తెనాలి, మేజర్ న్యూస్ :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించడం పట్ల వాసవి యూత్ హర్షం వ్యక్తం చేసింది. ఆర్యవైశ్య సమాజానికి గర్వకారణంగా పలువురు పేర్కొన్నారు. ఈ మేరకు తెనాలిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో మంగళవారం నిర్వహించనున్న కార్యక్రమ కరపత్రాలను వాసవి యూత్ నాయకులు ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఆయా ప్రాంతాల్లోని వాసవి ఆలయాలను సందర్శించి అధికారికంగా అమ్మవారికి పసుపు, కుంకుమ మరియు చీర-సారె సమర్పించనున్నట్లు చెప్పారు. మంగళవారం జరగనున్న కార్యక్రమానికి కులమతాలకతీతంగా బోసురోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానానికి తరలిరావాలని భక్తులకు పిలుపునిచ్చారు. అమ్మవారికి అనేక విశేష పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సహస్ర గళముతో అమ్మవారి గానామృత గీతాలాపన, దేవస్థానం ఆధ్వర్యంలో పొట్టూరి వెంకట ఆదిలక్ష్మి పర్యవేక్షణలో ఈ బృహత్తర కార్యక్రమం జరుగుతుందన్నారు. 1108 మంది మహిళలు ఏకకాలంలో అమ్మవారిని కీర్తిస్తూ గీతాలాపన చేస్తారని తెలిపారు. ఇదే వేదికపై శ్రీ వాసవి అమ్మవారి దేవస్థానం అధికారిక వెబ్సైట్ ను కూడా ఆవిష్కరించనున్నారు. ఈ మహోత్సవంలో పాల్గొని వాసవి మాత ఆశీస్సులు పొందవలసిందిగా కోరారు. కార్యక్రమంలో వాసవి యూత్ నాయకులు నాళం రజనీకుమార్, కొప్పురావూరి కిషోర్, కనమర్లపూడి శ్రీనివాస్, మాజేటి బదరి కిరణ్, చీమకుర్తి సతీష్, దేసు రవి, వలివేటి సురేష్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు విశేష స్పందన



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పాల్గొని, పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుండి నేరుగా అర్జీలను స్వీకరిం చారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం, పింఛన్లు, గృహనిర్మాణం తదితర సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు సమర్పించారు. ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించిన ఎమ్మెల్యే, సంబంధిత శాఖల అధికారులను వెంటనే సంప్రదించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ, ప్రజల సమస్య ల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమ ని, కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్య కు న్యాయం చేయడానికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

# యూరియా కోసం బారులు తీరున రైతులు

**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలో రైతన్నలు యూరియా కోసం సొసైటీ వద్ద బారులు తీరారు. రైతుల సమస్యలను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి వెంకటేశ్వర్లు బారులు తీరిన రైతన్నలను సందర్శించి మాట్లాడుతూ యూరియా కొరకు ఖరీఫ్ సీజన్ నుంచి ఈనాటి వరకు క్యూలో నిలబడాల్సి వస్తుందని, మండలంలో ఏ సొసైటీలో ఎక్కడ దొరుకుతుంద నేది కూడా తెలియకుండా ఉందని తెలిపారు. యూరియా కోసం పనులు మానుకుని పరిగెత్తుకుని వెళ్ళ వలసిన పరిస్థితులు ఉన్నాయని, సమాచారం అందితే అక్కడికి ఉరుకులు పరుగుల మీద వెళుతున్న యూరియా పొందక తిరుగుటపా కట్టవలసి వస్తుంద ని రైతులు తెలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ కార్డు కలిగిన రైతుకు ఐదు కట్టలు ఇస్తున్నారని, రికమండేషన్ ఉంటే ట్రాక్టర్ నిండా తీసుకుని వెళుతున్నారని రైతన్నలు వెంకటేశ్వర్లు వద్ద విన్నవించడం జరిగిందని అన్నారు. సీజన్ ఆరంభం నుండి రెండు మూడు సార్లు వేదపెట్టినప్పటికీ వర్షాల కారణంగా. విత్తనం మొలకెత్తనందున నందున తిరిగి రైతులు వేరే ప్రాంతాలకు వెళ్లి నారు కొనుగోలు చేసి నాట్లు.వేచుకున్నారని. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఏడాది వ్యవసాయ పంట.లు వర్షాల కారణంగా 25 నుంచి 30 బస్తాల లోపే దిగుబడులు వచ్చాయని, దిగుబడులు తక్కువ అయినప్పటికీ ధర ధర లేక రైతుకు మిగిలింది ఏం లేదని అన్నారు. ధాన్యమును రైతులు మొదటలో 1420 రూపాయలు ధరకి ప్రైవేటు వ్యక్తులకి అమ్ముకున్నారని, ప్రభుత్వం ధాన్యం మద్దతు ధర 1792 ప్రకటించినప్పటికీ తేమ 17% ఉండాలని ప్రభుత్వం నిబంధనలను పెట్టడంతో ధర రాలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధన వల్ల 1300 రూపాయలకు 75 కేజీల బస్తా ను అమ్ముకోవలసి న పరిస్థితులు వచ్చాయని రైతులు, కౌలు రైతులు తమ బాధలను వ్యక్తం చేసినట్లుగా తెలిపారు. దాన్యం అమ్ముకున్న తదుపరి రేట్లు



పెరిగాయని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వఎటువంటి సహాయం చేయ.నందున. వ్యవసాయంలో రైతులు నష్టపోయారని అన్నారు.ప్రభుత్వం రైతు సేవ కేంద్రాల ద్వారా ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయటం జరుగుతుందని. తెలియజేసినప్పటికీ, ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేయలేదని, నామమాత్రంగానే కొనుగోలు చేసిందని, దానివల్ల కొన్ని వేల రూపాయలు రైతులు, కౌలు రైతులు నష్టపోయారని అన్నారు. ఖరీఫ్ సీజన్. పూర్తి కాగా, రబీ సీజన్ లో మొక్కజొన్న పంటలకు యూరియా కోసం పనులు మానుకొని చక్కర్లు కొట్టవలసి న పరిస్థితులు తలెత్తుతున్నాయని, డీఏపీ లిక్విడ్ లాంటి వాటిని కొంటేనే ఇస్తామని నిబంధనలను పెడుతున్నారని, తద్వారా రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇ ప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు ఇబ్బందులు కలుగకుండా సత్వరమే ఎరువులను సరఫరా చేయాలని వెంకటేశ్వర్లు కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, రైతు సంఘం మండల కార్యదర్శి వై. బ్రహ్మేశ్వర రావు, రైతులు వెంకటేశ్వరరావు, ఎస్కే జానీ, టి లక్ష్మణరావు, బి రమేష్, కె కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వేమన జయంతి ఉత్సవాలు



**యడ్లపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రపంచ ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రం కొండవీడు కోటలో వేమన మండపం దగ్గర ఉన్న వేమన విగ్రహం వద్ద వేమన జయంతి ఉత్సవాన్ని కొండవీడు కోట అభివృద్ధి మరియు నరసరావుపేట శ్రీనాథ సాహితి పరిషత్, అటవీ శాఖ సిబ్బంది కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనాథ సాహితీ పరిషత్ కార్యదర్శి శ్రీ స్వర్ణ చిన్న రామిరెడ్డి మాట్లాడుతూ వేమన ప్రజాకవిగా, యోగి వేమనగా ప్రసిద్ధుడని, సమాజంలో మూఢనమ్మకాల మీద మరియు సామాజిక రుగ్మతల మీద ఆటవెలది పద్యాలను ఈటెలగా చేసి తన పదునైన జాను తెలుగు పదాలతో విశ్వదాభిరామ వినురవేమ మ కుటటం పెట్టి ఆంధ్రదేశంలోనేకాక, తెలుగువారు ఎక్కడున్నా కనీసం ఒక పద్యమైనా రాని వారు లేరంటే అతిశయోక్తి కాదు. ఇవాళ ప్రపంచంలో అనేక భాషల్లో ఆయన పద్యాలను తర్జుమా చేయబడ్డాయి. ప్రతి సామాజిక అంశాన్ని స్పృశించి నిషితంగా విమర్శించి ఎండగట్టిన ప్రజాకవి వేమన, నేటి తరానికి ఆదర్శఆదర్శం అని,ఆయన పద్యాల్ని మనం, మన పిల్లలు చదివి వాటిని అనుసరించవలసిన అవసరం ఎంతైనా ఉందని వివరించాడు. పల్నాడు జిల్లా అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వీరేశలింగం నాయుడు మాట్లాడుతూ వేమన శతకం అన్ని శతకాల్లో ప్రజాదరణ పొందిందని ఈ శతకం పద్యం ఒకటైన రానివారు ఎవరు ఉండరని ప్రస్తుతం తెలుగు భాషకు ఆదరణ తగ్గుతున్న కాలంలో వేమన కవిత్వానికి వేమన పద్యాలకు ఎంతో విలువందని చెప్పాడు. కార్యక్రమంలో నరసరావుపేటకు చెందిన వేమన పద్యాల గాయకుడు వేమన సతీష్ కొన్ని పద్యాలను ఆలపించారు. తరువాత సరసరావుపేట కవి వెంకటరెడ్డి వేమన మీద చక్కని పద్యం చదివి వినిపించారు. కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి మాట్లాడుతూ వేమన కొండవీడుకు చెందిన వాడు అని చెప్పటానికి కొండవీడు కోటలో వేమన మండపం ఉందని వేమన శతక పద్యాల్లో అత్యంత ఆదరణ కలిగిన పద్యం ఊరు కొండవీడు, ఉనికి పశ్చిమ వీధి, మూగచింతపల్లి మొదటి ఇల్లు ఎడ్డే రెడ్డి కులం అదేమని తెలుపుదు, విశ్వదాభిరామ వినురవేమ, అనే పద్యం ఉందని వీటి రెండు ద్వారా వేమనకు కొండవీడుకు అవినాభావ సంబంధం ఉన్నదని అందువలన ఇక్కడ వేమన విగ్రహాన్ని కొండవీడు కోట అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి గత ఏడు సంవత్సరముల నుంచి వేమన జయంతిని కొండవీడులో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వేమన కవిత్వం వెలుగులోకి రావడానికి సిపి బ్రౌన్, కట్టమంచి రామలింగారెడ్డి, వంగూరి సుబ్బారావు, రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ, వేటూరి ప్రభాకర్ శాస్త్రి గారు, బండారు తమ్మయ్య గారు, మరుపూడి కోదండరామిరెడ్డి గారు, ఆచార్య ఎన్ గోపి, ఆరుద్ర, నార్ల వెంకటేశ్వరరావు మొన్నగువారు కలుద్దాం పరిశోధన చేసి ఎన్నో రచనలు తమ తమ కోణాల్లో వేమన జీవితము, వేమన కాలము, వేమన కుటుంబ నేపథ్యము, ఎప్పుడు మరణించాడు, అనే విషయాన్ని రచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కొండవీడు బీట్ ఆఫీసర్ పురుషోత్తమరాజు, ఇతర అటవీ శాఖ సిబ్బంది నరసరావుపేట నుంచి ఆవుల మురళీధర్ రెడ్డి దంపతులు మరియు పుట్టకోట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా కవి యోగివేమన జయంతి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** సంఘలో ఉన్న మూఢ నమ్మకాలపై తన ఆట వెలది పద్యాలతో అలుపెరగని పోరాటం చేసిన గొప్ప ప్రజా కవి యోగివేమన అని సంఘ సేవకులు మేళ్లచెరువు వీరాంజనేయులు అన్నారు. శ్రీనాథ సాహితీ పరిషత్ మరియు ఆంధ్ర చైతన్య గ్రూపు ఆధ్వర్యంలో స్థానిక వైశ్య బాలమిత్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన యోగివేమన జయంతి కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని తమ సందేశాలను వినిపించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ చెరెడ్డి మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ యోగులలో కెల్లా ధర్మయోగి ప్రజా కవి వేమన అని వేమన సమాజంలో ఉన్న ప్రతి అంశాన్ని తనదైన దృక్కోనం లో స్పృశించార ని అందులో ఉన్న చెడుని ఎత్తి చూపించి పరివర్తన కోసం తన ప్రయత్నం చేశారని ఆయన అన్నారు. తిలింగేశ్వర స్వామి, గుంటూరు మస్తాన్ స్వామి తదితరులు వంటి యోగులు 300 సంవత్స రాలు పాటు జీవించిన చరిత్ర ఉందని అదేవిధంగా యోగివేమన కూడా శతాధిక సంవత్సరాలు జీవించి ఉండటానికి అవకాశం ఉందని అన్నారు. కార్యక్రమ నిర్వాహ కులు స్వర్ణ చినరామిరెడ్డి మాట్లాడుతూ వేమన ను గూర్చి మొదటిసారిగా వెలుగులోకి తెచ్చింది ఫ్రెంచి సాహిత్య కారుడు అబేదుబై అని, తదుపరి బ్రౌన్ దొర వేమన పై అనేక సంవత్సరాలు పరిశోధించి వేమన



పద్యాలను సమీకరించి అచ్చు వేయించి ఆ పద్యా లను ఇంగ్లీషు భాష లోకి అనువదించి ప్రపంచ వ్యాప్తం చేశారని అన్నారు. కార్యక్రమాలు ఆత్మీయ అతిథిగా పాల్గొన్న వేమన మహేష్ వేమన పుట్టు పూర్వోత్తరాలు ను వివరించి అనేక వివరణ లతో వేమన పద్యాలను సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సారథి, బత్తుల మురళి, చేగు వెంకటేశ్వరరావు, రెడ్డి జాలయ్య, కె వీర బ్రహ్మాచారి నంద్యాల నమ్మి రెడ్డి, వంకాయల పాటి రవి, ఈవు రీ.వెంకటరెడ్డి, కొఠారి. రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పిట్స్ కళాశాలలో నేడే ఫ్రెషర్స్ డే

**– అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్**

**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో గల ప్రియదర్శి నీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మరియు ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ ఫర్ ఉమెన్ కళాశాలలో నేడు ఫ్రెషర్స్ డే జరుగుతుందని కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఫ్రెషర్స్ డే వేడుకలకు చీఫ్ గెస్ట్ గా పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, ఎన్ మాలతి జయకృష్ణ, ఏపీఐడిసి ప్రెసిడెంట్ దేగల ప్రభాకర్, జిల్లా జనసేన ప్రెసిడెంట్ జి వెంకటేశ్వరరావు, ఏఎన్యూ రెక్టార్ ఆర్. శివరామ ప్రసాద్ కళాశాల చైర్మన్ చందు రామారావు, సెక్రటరీ చందు విజయలక్ష్మి, వైస్ చైర్మన్ చందు రోహిత్, చందు విజయ దుర్గ. పాల్గొంటారని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు.

# తిరుపతమ్మ అమ్మవారి జ్యోతి, నగర సంకీర్తన

**– అధిక సంఖ్యలో తరలివచ్చిన తిరుపతమ్మ స్వాములు**



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వాముల నగర సంకీర్తన, జ్యోతి కార్యక్రమం పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లోని మన్సుర్షాపేట లో కన్నుల పండువగా జరిగింది. ఉదయం 6 గంటల కు మన్సుర్షాపేట శివాలయం నుండి పసుపు, కుంకుమ లతో స్వాములు అమ్మవారి నగర సంకీర్తన కు బయలుదేరారు. నగర సంకీర్తన తో పాటు జ్యోతి కార్యక్రమం నిర్వహించారు. నగర సంకీర్తన కార్యక్రమం నారాయణపురం ఆర్ అండ్ బి బంగ్లా సెంటర్, బస్టాండ్ సెంటర్ ల మీదుగా రైల్వేస్టేషన్ రోడ్ లోని రామాలయం మీదుగా సాయిబాబా గుడి బజార్ ల మీదుగా తిరిగి శివాలయం కు చేరుకుంది. ఈ సందర్భంగా స్వాముల తిరుపతమ్మ ఘోష తో దాచేపల్లి లోని వీధులు మారుమ్రోగాయి.అనంతరం మాలధారణ స్వామీలు సద్ది చేయటం తో పాటు ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో నారాయణపురం కు చెందిన ప్రధమ గురుస్వామి ఔరంగాబాద్ మస్తాన్ గురుస్వామి, కొప్పుల హనుమయ్య గురుస్వామి,బలిమిడి నరసయ్య గురుస్వామి, కొత్త రామారావు గురుస్వామి, బత్తుల శ్రీనివాసరెడ్డి, రంగా సాంబశివరావు గురుస్వాములు జ్యోతి కార్యక్రమం నిర్వహించినట్లు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షులు అన్నం సైదులు గురుస్వామి తెలిపారు.జ్యోతి కార్యక్రమం లో రెండు రాష్ట్రాలకు చెందిన మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

# ఖబరాస్తాన్ అభివృద్ధి కమిటీ ఆర్థిక సహాయం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** స్థానిక నరసరావుపేట పట్టణం లోని బాబాపేట 6 వ వార్డులో నివశిస్తున్న షేక్ ఇస్మాయిల్ తీవ్ర అనారోగ్యంతో మరణించడం జరిగినది. షేక్ ఇస్మాయిల్ తల్లిదండ్రులకు ఇద్దరు కవలలైన కుమారులు. ఇరువురు పుట్టుకతోనే వికలాంగులు. షేక్ ఇస్మాయిల్ తండ్రి చిన్నతనంలోనే మరణించడం మరియు బంధువులు ఎవ్వరూ లేకపోవడంతో పరిస్తితి తెలుసుకున్న అనంతరం స్థానిక నరసారావుపేట శాసనసభ్యులు డా॥ చదలవాడ అరవిందబాబు సహాయ సహకారాలతో నరసరావుపేట ఖబరాస్తాన్ అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ షేక్ మీరావలి మరణించిన వ్యక్తి మట్టి ఖర్చుల నిమిత్తం ఇస్మాయిల్ తల్లి షేక్ మస్తాన్ బి కు రూ 4000/ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్, నరసరావుపేట మాజీ కౌన్సిలర్, షేక్ కరీముల్లా, షేక్ మాబు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించండి



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 71 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ జె వి.సంతోష్, మహిళా పోలీస్ స్టేషన్ డీస్పీ ఎం.వెంకటరమణ పాల్గొన్నారు.

## 22న నరసరావుపేటకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాక

### కోటప్పకొండ దర్శనం, కొత్తపాలెం రహదారి ప్రారంభోత్సవం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 22వ తేదీన నరసరావుపేటకు పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా ముందుగా కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకోనున్నారు. అనంతరం కోటప్పకొండ నుండి కొత్తపాలెం వరకు వెళ్లే రహదారిని అధికారికంగా ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ రహదారి ప్రారంభంతో పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడనుంది. డిప్యూటీ సీఎం పర్యటనకు సంబంధించి స్థానిక అధికారు లు,పార్టీ నాయకులు ఏర్పాట్లు ముమ్మరంగా చేపట్టారు. భద్రతా ఏర్పాట్లు కూడా కట్టుదిట్టంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే డా॥ చదలవాడ అరవింద బాబు తెలియజేశారు.

## త్రికోటేశ్వరస్వామి దేవస్థానము అన్నప్రసాద వితరణకు రూ. 2 లక్షల విరాళం



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రముఖ శైవ పుణ్యక్షేత్రమైన కోటప్పకొండలో స్వయంభువుగా వెలసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానము అన్నప్రసాద వితరణకు సోమవారం సైనికపురి, సికింద్రాబాద్ వాస్తవ్యులు శ్రీ విజయ్ కాంత్ కోటేశ్వరన్ అన్నదానము జరుపుటకు రూ.2,00,000/- లు ఇచ్చినట్లు సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి డి.చంద్రశేఖరరావు తెలిపారు.

## పుస్తక పఠనం, మెదడుకు వ్యాయామం

### - తెదేపా పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు దరువూరి





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పుస్తక పఠనం మెదడుకు వ్యాయామం అని, విజ్ఞానంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని మెరుగుపరచడం, ఒత్తిడిని తగ్గించి మానసిక ప్రశాంతతను ఇవ్వడం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుందని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణంలోని వావిలాల పార్కులో అమరావతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఫోన్లు వదలండి పుస్తకాలు పట్టండి" కార్యక్రమంలో భాగంగా ఓపెన్ బుక్ రీడింగ్ సెక్షన్ కి దరువూరి ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుస్తక పఠనం వ్యక్తిత్వ వికాసానికి, జీవితంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడానికి చాలా అవసరమన్నారు. వినటం కంటే చదవటం చదవడం కంటే రాయటం మంచిదని ఎప్పటినుంచో పెద్దలు చెప్పారన్నారు. సమాజానికి అవసరమైన కార్యక్రమం అన్నారు. మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న సేవాసమితి సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ, తెదేపా పట్టణ అధ్యక్షులు మస్తాన్ వలి, కార్యదర్శి జానీ బాబు పాల్గొన్నారు.

## వినుకొండ ఆర్టీసీ బస్టాండ్ వద్ద పెరిగిన ప్రయాణికుల రద్దీ

**వినుకొండ మేజర్ న్యూస్ :** పల్నాడు వినుకొండ ఆర్టీసీ బస్టాండ్ వద్ద తొక్కిసలాట బస్సు ఎక్కే సమయంలో రద్దీ ఎక్కువగా ఉండటంతో తొక్కిసలాట నలుగురికి తీవ్రగాయాలు అయినట్టు సమాచారం వినుకొండ-విజయవాడ బస్సు ఎక్కే సమయంలో ఘటన. చోటు చేసుకుంది విషయం తెలుసుకున్న పట్టణ సీఐ ప్రభాకర్ రావు బస్టాండ్ వద్ద కొచ్చి పరిస్థితి మొత్తాన్ని కంట్రోల్ చేశారు ఆ తరుణంలో డిపోలో అనుమానాస్పదంగా తిరుగుతున్న కొంతమంది పిక్ పాకెట్స్ ని పట్టుకోవటం కూడా జరిగింది సంక్రాంతి పండుగ సెలవులు ముగియడంతో తమ తమ ప్రాంతాలకు కాలేజీలకు వెళ్తున్న ప్రయాణికులు అధికంగా రావడంతో ప్రయాణికుల రద్దీ పెరిగింది ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా అదనపు బస్సులు లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమైన వినుకొండ ఆర్టిసి యాజమాన్యంపై పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# పీఎంఈవై ఇళ్ళ నిర్మాణాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి

### - జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**గుంటూరు కేలెక్టరేట్, మేజర్ న్యూస్ :** జిల్లాలో పీఎంఈవై ఇళ్ళ నిర్మాణాలకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవో లు అత్యదిక ప్రాధాన్యత ఇచ్చి పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా హౌసింగ్, గ్రామ, వార్డు సచివాలయల సేవలు, ఉపాధి హామీ పథకం తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవో లు మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లేఅవుట్లు లోని ఆప్షన్ 1,2 లోని ఇళ్ళు నిర్మాణాలు ఉగాది నాటికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి అయ్యేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవో లు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలి అన్నారు. ఆప్షన్ 3 లో నిర్మించిన ఇళ్ళలో స్టేజ్, క్వాలిటీ డివియేషన్స్ ను కాంట్రాక్టు తో వెంటనే సరిచేయించాల న్నారు. పీఎంఏవై 2.0 లో మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణాల పనులు జనవరి నెల 31 నాటికి నూరుశాతం గ్రౌండింగ్ చేయాలన్నారు. పాజిటివ్ పర్సెప్షన్ లో మరింత మెరుగ్గా ఫీడ్ బ్యాక్ వచ్చేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. మన మిత్రా వాట్సాప్ గవర్నర్ సేవలు మరింత విస్తృత స్థాయిలో ప్రజలు వినియోగించుకునేలే అవగాహన కల్పించాలన్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ను ఫిబ్రవరి 10 నాటికి పూర్తి అయ్యేలా సచివాలయ ఉద్యోగులతో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ మరింతగా మెరుగుపరచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు చేసిన పనులు మార్చి 31 నాటికి ఖచ్చితంగా పూర్తి చేసి బిల్లులు ఆన్ లైన్ నమోదు చేయాలన్నారు. పూర్తి అయిన పనులకు నిర్దేశిత ప్రమాణాల ప్రకారం ఫోటోలు, డాక్యుమెంట్లు ఖచ్చితంగా అప్లోడ్ చేసేలా ఏపీఓలు, ఎంపీడీవో చర్యలు తీసుకోవాలి. ఉద్యోగులందరూ ఐజీఓటీ కర్మయోగి కోర్సులను పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డ్వామా పిడి శంకర్, సీపీఓ శేషశ్రీ, జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, పశుసంవర్ధక శాఖ జెడీఎ కెవీవీ సత్యన్నారాయణ , జిల్లా జీఎస్ డబ్ల్యుఎస్ అధికారి పీహెచ్ కృష్ణ ,ఈఈ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య పేపర్ క్యాలెండర్

### ఆవిష్కరించిన వినుకొండ సబ్ రిజిస్టర్

**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం లోని వినుకొండ పట్టణంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు సబ్ రిజిస్టర్ గా ఉన్నటువంటి షేక్ మాలిక్ష కి నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ను నేటి దినపత్రిక సూర్య వినుకొండ ఆర్సి ఇంచార్జ్ చైతన్య అందజేయడం జరిగింది.



# జగ్గడిగుంటపాలెంలో కార్డెన్ సెర్చ్




**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలి డిఎస్పి బి జనార్ధన రావు సారధ్యంలో సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది మండల పరిధిలోని జగ్గడిగుంటపాలెంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. రూరల్ పరిధిలోని జగ్గడిగుంటపాలెం, టిడ్కో గృహ సముదాయంలో ఉన్న ఐదు బ్లాక్ లలో పోలీసులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు. సముదాయంలో నివాసం ఉండే ప్రతి ఒక్కరి వివరాలను తెలుసుకున్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 75 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ వాస్తవ లబ్ధిదారులతో పాటు, కొందరు అద్దె ప్రాతిపదికన నివసిస్తున్నారని, అలాగే మరి కొంతమంది గోడౌన్లుగా కూడా ఉపయోగిస్తున్నారని చెప్పారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు సంకల్పం కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ రహిత సమాజానికి ప్రజల సహకారం కోరుతూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సీజ్ చేసిన వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు చూపిన వారికి వాహనాలు అప్పగిస్తామని స్పష్టం చేశారు. లేనిపక్షంలో వాటిని రవాణా శాఖకు తదుపరి చర్యల నిమిత్తం అప్పగిస్తామన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల సమాచారం ఉంటే కచ్చితంగా పోలీసులకు తెలియచేయాలన్నారు. డ్రగ్స్ నియంత్రణపై ప్రతి ఒక్కరిలో అవగాహన అవసరమని రూరల్ సీఐ నయాబ్ రసూల్, త్రీ టౌన్ సిఐ ఎస్ సాంబశివరావు చెప్పారు. డ్రగ్స్ లేని సమాజానికి తమ వంతు కృషి చేస్తామని స్థానికులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ మల్లికార్జునరావు, టూ టౌన్ సిఐ రాముల నాయక్, ఎస్సై ఆనంద్, పలువురు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి... వైభవంగా అన్నదాన కార్యక్రమం

**యడ్లపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని బోయపాలెం శివారు తుమ్మలపాలెం గ్రామంలో తెలుగు జాతి గర్వకారణుడు, నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. ఉదయం నుంచే గ్రామస్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది పేదలు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొని భోజనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ మారాచు వెంకటేశ్వరరావు, సొసైటీ ప్రెసిడెంట్ మారాజు శ్రీనివాస్ రావు, నియోజకవర్గ తెలుగు యువత సెక్రటరీ మర్రిపల్లి శ్రీనివాసరావు, ప్రతిపాడు బీసీ నాయకుడు కందుల గోపాలరావు పాల్గొని ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్టీఆర్ గారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని, ఆయన ఆశయాలు, సేవాభావనను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారానే ఎన్టీఆర్ స్మృతికి నిజమైన నివాళి



అర్పించినట్టవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ఎన్టీఆర్ అభిమానులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అన్నదాన కార్యక్రమం సజావుగా సాగేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# కేంద్రం నిధులు పొందడంలో జిల్లా అధికారులు క్రియాశీలకంగా వ్యవహరించాలి

## ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు

**నెలాఖరులోగా మూడో త్రైమాసికం నిధులు పూర్తిగా వినియోగించండి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**






**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వీలైనంత ఎక్కువ నిధులు పొందడంలో జిల్లా అధికారులు క్రియాశీల కంగా వ్యవహరించాలని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవ రాయలు ఆదేశించారు. తమ శాఖల పరిధిలోని పథకాల కోసం వినూత్నమైన కార్యక్రమాలు రూపొందించి నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చదలవాడ అరవింద బాబు, జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, డీసీసీబీ బ్యాంకు చైర్ పర్సన్ మక్కెన మల్లికార్జునరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ నిధుల కొరత ఎదుర్కొం టున్న రాష్ట్రానికి కేంద్రం అందించే సహకారాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక కంగా కేంద్ర ప్రభుత్వ నిధులు వినియోగించిన జిల్లాగా పల్నాడు నిలిచిందని, నిధులు ఎక్కువ సంపాదించగలిగితే జిల్లాలో మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా 2025-26 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో విని యోగించి, యూసీ (యుటిలైజేషన్ సర్టిఫికేట్) లను సమర్పించాలన్నారు.

# శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

## - సిక్కిం ఇంజినీరింగ్ విద్యార్థులతో వీసీ ఆచార్య సతీష్ కుమార్






**మంగళగిరి, మేజర్ న్యూస్:** రోజురోజుకీ అభివృద్ధి చెందుతున్న శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అప్పుడే విద్యా రంగంలో విజయం సాధ్యమవుతుందని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ సిక్కిం క్యాంపస్ లో ఇంజనీరింగ్ చదువుతున్న 60 మంది విద్యార్థులు సోమవారం ఏపీ ఎస్ఆర్ఎం క్యాంపస్ కు చేరుకున్నారు. వీరంతా ఫిబ్రవరి 5వ తేదీ వరకూ ఇక్కడే ఉండి వివిధ అంశాలపై జరిగే వర్క్ షాపుల్లో పాల్గొననున్నారు. సోమవారం ఉదయం యూనివర్సిటీలో జరిగిన విద్యార్థుల క్యాంపస్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ లో భాగంగా వర్సిటీ ఉప కులపతి ఆచార్య సతీష్ కుమార్ సిక్కిం విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. రీసెర్చ్ ఓరియెంటెడ్ యూనివర్సిటీగా పేరున్న ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీలో పరిశోధనా లేబొరేటరీలు, తరగతి గదులు, బోధనా పద్ధతులు, క్రీడా సదుపాయాలు వంటివి ఎంతో ఘనంగా ఉంటాయనీ, వీటన్నింటినీ స్వయంగా చూసి అవసరమైన జ్ఞానాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల మేధో, మనో వికాసం కోసం ఇండస్ట్రియల్ విజిట్స్ ఏర్పాటు చేశామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సిక్కిం యూనివర్సిటీ విద్యార్థుల బృందానికి నేతృత్వం వహించిన డాక్టర్ మనీషా, డాక్టర్ విశ్వజిత్, డాక్టర్ రితేష్ లు రెండు వారాల తమ ప్రణాళికలను వివరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ సతీష్ కుమార్ సిక్కిం విద్యార్థులకు వెల్ కమ్ కిట్స్ ను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రేమ్ కుమార్, రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిల్ థాపా ఈశ్వరీ స్కూల్ డీన్ డాక్టర్ విష్ణుషథ్, డైరెక్టర్లు గురుప్రీత్ సింగ్, అనూప్ సింగ్, సుస్మితాసింగ్, పంకజ్ బల్వేరియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా, నగర అధ్యక్షులు

**బిఆర్ స్టేడియం నుండి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ**



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** జిల్లా, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా యన్నం సుధీర్ బాబు, ఖలీల్ సోమవారం బిఆర్ స్టేడియం నుండి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ లింగంశెట్టి ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేతలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు యన్నం సుధీర్ బాబు, ఖలీల్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తామని, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసి,పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటం చేస్తామని ప్రకటించారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ రాహుల్ గాంధీని చూసి మోదీ ప్రభుత్వం భయపడుతోందని, ప్రతిపక్షాలపై ఈడీ,సిబిఐ కేసులంటూ మోడీ సర్కార్ బ్లాక్ మెయిల్ కు పాల్పడుతోందన్నారు. రాజధాని పేరుతో రైతుల భూములను కూటమి ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతుందని మండిపడ్డారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, వి.గురునాథం, టీ. వెంకటేశ్వరరావు, మోహన్ రెడ్డి, కిరణ్, రామకృష్ణ, జవహర్ బాబు, కరీం, సలీం, వెంకట్ రెడ్డి, పోల్ రెడ్డి, యలమంద, సందీప్,నాగుల్ మీరా,దిలీప్ పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**తెనాలి, మేజర్ న్యూస్:** తెనాలి స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయ పరిధిలో వివిధ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలు, సహాయకురాళ్ళ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి పి విజయ గౌరీ సోమవారం తెలిపారు. కొపల్లె గ్రామంలో ఒక అంగన్వాడీ కార్యకర్త పోస్టు, తెనాలి రూరల్ మండలం పెదరావూరు, సంఘం జాగర్లమూడి, చావా వారి పాలెం, బుర్రిపాలెం, నందివెలుగు, జాకీర్ హుస్సేన్ నగర్, కటెవరం గ్రామంలో ఒక్కొక్క సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు కోరుకున్నట్టు తెలిపారు . కొల్లిపర మండలంలో సిరిపురం, అన్నవరం కొత్త బొమ్మువానిపాలెం, కుంచవరం గ్రామాలలో ఒక్కొక్క పోస్టునకు దరఖాస్తులు కోరుతున్నట్లు చెప్పారు. తెనాలి మున్సిపల్ పరిధిలోని 31 వ వార్డు, 38వ వార్డు, 33వ వార్డులలో ఒక్కొక్క అంగనవాడి సహాయకుల చొప్పున మొత్తం ప్రాజెక్టు పరిధిలో 15 అంగనవాడి సహాయకుల, ఒక అంగన్వాడీ కార్యకర్త నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ సహాయకులు ఏడో తరగతి పాస్ అయి ఉండాలని 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగి వివాహితులై ఉండాలని అన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 28వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.మరిన్ని వివరాలకు తెనాలి సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

# ఎర్రజెండాల ఐక్యత వర్ధిల్లాలి

**సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు లోకం భాస్కరరావు**



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు సభ ను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు లోకం భాస్కరరావు కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు సభ ఖమ్మంలో వామ పక్షపార్టీల ఆధ్వర్యంలో ఇండియా టుడే అండ్ బిఫోర్ ది లెఫ్ట్ పై సెమినార్ జరుగుతుందని లోకం భాస్కరరావు తెలిపారు .ఖమ్మంలో జరిగే సెమినార్ లో ఎర్రజెండాల ఐక్యత దిశగా సాగాలని కోరుకుంటున్నట్లు సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు లోకం భాస్కరరావు తెలిపారు.

# యోగి వేమన జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**యోగి వేమన బోధనలు సమాజానికి దిశానిర్దేశకాలు**





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** వేమన బోధనలు సమాజానికి దిశానిర్దేశకాలని జిల్లా కలెక్టర్ తెలిపారు . సోమవారం యోగి వేమన జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో యోగి వేమన చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకా లను ఖండిస్తూ సమానత్వం, నైతికత, మానవ విలువలను తన పద్యాల ద్వారా ప్రజలకు అందించిన మహనీయుడు యోగి వేమన అని పేర్కొన్నారు. సత్యం, ధర్మం, ఆచరణాత్మక జీవన విధానమే వేమన బోధనల సారమని, యువత ఆయన సందేశాలను జీవితంలో అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహాకవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి మురళి, ఇతర అధికారులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి - ఎమ్మెల్యే బూర్ల



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరులోని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధి ప్రజల సమస్యల పరిష్కార వేదిక సోమవారం జరిగింది. శాసనసభ్యులు డా.బూర్ల రామాంజనేయులు కి నియోజకవర్గ ప్రజలు, తమ సమస్యలను వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్ని సమస్యలను సంబంధిత అధికారులకు సూచించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

# కాకాని శివయ్య సేవలో హైకోర్టు న్యాయమూర్తి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారిని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి. మల్లికార్జునరావు దంపతులు సోమవారం దర్శించుకున్నారు. న్యాయమూర్తి దంపతులకు ఆలయ అధికారులు సాదర స్వాగతము పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. న్యాయమూర్తి దంపతులు రాహు కేతు పూజలలో పాల్గొన్నారు. శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు అభిషేకం తదితర పూజలు అనంతరము ఆలయ అర్చకులు, వేదపండితులు వేద ఆశీర్వచనం చేయగా శ్రీ స్వామి వారి శేషవస్త్రముతో సత్కరించి లడ్డు ప్రసాదములు, శ్రీ స్వామి వారి చిత్రపటం అందజేసినట్లు ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ తెలిపారు.

**ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116**

# ప్రశాంతంగా ఉన్న కులాల, మతాల మధ్య చిచ్చు రగిలించటం దారుణం

## - పట్టణ పార్టీ అధ్యక్షులు చెన్నారావు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:-** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురజాల నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాచవరం మండలం పిన్నెల్లి గ్రామం ఎస్సి సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తిగత గొడవల్లో సాల్మన్ అనే సోదరుడు చనిపోవటం జరిగింది. అతనికి మా ఎస్సీ సెల్ తరపున శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆ కుటుంబానికి మా సానుభూతి తెలియజేస్తున్నాం అంటూ ఆ విషయాన్ని మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి, శవ రాజకీయాలకు అలవాటు పడ్డ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ పార్టీ వాళ్లు, వ్యక్తిగత తగాదాలు పార్టీకి అంటగట్టి తెలుగుదేశం పార్టీ వాళ్లు చంపారని, దీని వెనుక శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఉన్నారని, నానా హంగామా సృష్టిస్తూ.. కులాల, మతాల మధ్య చిచ్చు రగిలించి ప్రశాంతంగా ఉన్న పల్నాడు ప్రాంతంలో వైషమ్యాలు రెచ్చగొట్టడానికి చూడటం దారుణం. ఈ చర్యలను మేము ఎస్సీ సెల్ సోదరుల తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ని సూటిగా అడగదలుచుకున్నాం. నువ్వు ఎమ్మెల్యేగా ఉన్న 2019- 24 కాలంలో చేసిన దాడులు హత్యలు మరిచిపోయారా లేక ప్రజలు మరిచిపోయారనుకుంటున్నారా? గురజాల మండలం అంబాపురం గ్రామంలో దోమతోటి విక్రమ్ అనే వ్యక్తిని విచారణ పేరుతో హైదరాబాద్ నుండి పిలిపించి దారుణంగా నరికి చంపడం జరిగింది. అది మీ రాజకీయ హత్య కాదా..? కారణం మీరు కాదా? ఇదే మాచవరం మండలంలో పిన్నెల్లి, మొర్జంపాడు గ్రామాల్లో బీసీ, ఎస్సీ, మైనార్టీలపై ఎంతో మంది పై భౌతికంగా దాడులు చేసి కాళ్లు చేతులు విరగ్గొట్టి గ్రామాలనుంచి తరిమేసింది వాస్తవం కాదా? దాచేపల్లి ముగ్గు మిల్లులో పనిచేసుకునే బీసీ సోదరులు నీలకంఠ రాజు అనే అతని కూలీ డబ్బులు అడిగిన పాపానికి కత్తులతో పొడిచి పేగులు బయటికి తీసి చంపింది వాస్తవం కాదా? కోనంకి గ్రామానికి చెందిన యోహాను అనే వ్యక్తిని పురుగుమందు నోట్లో పోసి చంపి చెట్టుకి వేలాడదీసింది మీ వ్యక్తులు కాదా? అది రాజకీయ హత్యలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో... సుమారు 11 మంది తెలుగుదేశం పార్టీ నాయకుల్ని కార్యకర్తలను మీ హయాంలో హత్యలు చేసింది వాస్తవం కాదా? మీ మైనింగ్ మాఫియా కు 8 మంది చిన్నారులను బలి తీసుకోవడం మీ దారుణాలకు పరాకాష్ట కాదా? నియోజకవర్గం అభివృద్ధిని, పల్నాడు ప్రశాంతగా వుండాలని కాంక్షించే వ్యక్తి మా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఏడుసార్లుగా గురజాల నియోజకవర్గం లోనే ఉంటూ పదవి ఉన్నా లేకపోయినా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సోదరులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ గురజాల నియోజకవర్గం అభివృద్ధి పరంగా తీర్చిదిద్దుతూ.. ఎక్కడా గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉంచిన ఘనత యరపతినేని శ్రీనివాసరావుది. ఒక్క ఛాన్స్ అంటూ నరసరావుపేట నుండి వచ్చి ఎమ్మెల్యే అయిపోయి ఇక్కడి వనరులన్నీ దోచుకుని, కులాల, మతాల మధ్య చిచ్చులు పెట్టి ఇక్కడ సంపాదించుకున్న సొమ్ము తో నరసరావుపేటలో షాపింగ్ మాల్ కట్టించుకున్న ఘనుడివి నువ్వు నువ్వా.. మా యరపతినేని గురించి మాట్లాడేది? దళితుల గురించి మాట్లాడే హక్కు నీకు మీ పార్టీకి లేదని, ముందు ముందు దళితుల గురించి గానీ మా యరపతినేని గురించి మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడాల్సిందిగా హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ సమావేశంలో పిడుగురాళ్ల పట్టణ పార్టీ అధ్యక్షులు పిల్లి చెన్నారావు, మాజీ జెడ్పిటిసి గనిపల్లి శ్యామ్, మాచవరం మాజీ ఎంపీపీ కత్తి సరోజిని, కత్తి ప్రసంగి, చిలుముల దుర్గారావు, మంద డేవిడ్, లంజపల్లి కొండలు, పిన్నెల్లి శేఖర్, సౌరిబాబు, సాంబయ్య, వర్ల రత్నం, పనితి కాంతారావు, యారమాల హుసేన్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్ మేళా విజయం ప్రజలదే - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**- 343 ప్రదర్శన శాలల్లో రూ.25 కోట్లు పైగా విక్రయాలు..**



**గుంటూరు, కేలెక్టరేట్, మేజర్ న్యూస్:** సరస్ మేళా విజయం ప్రజలదేనని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. సరస్ మేళా విజయవంతం కావడం పట్ల సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరులో సరస్ మేళా గొప్ప విజయవంతం అయిందన్నారు. ఎంత పెద్ద కార్యక్రమమైన విజయవంతం చేయగలమనే విశ్వాసం, నమ్మకం కలిగిందన్నారు. సరస్ లో 343 ప్రదర్శన శాలలు ఏర్పాటు చేసి రూ.25 కోట్లు పైగా విక్రయాలు చేశారని తెలిపారు. ఇది జాతీయ స్థాయి కార్యక్రమం అన్నారు. కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ కృషి ఫలితంగా గుంటూరులో సరస్ జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 8వ తేదీన ప్రారంభించారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, జాతీయ పేదరిక నిర్మూలన విభాగం అధికారులు మంచి సహకారాన్ని అందించారని చెప్పారు. గుంటూరు ప్రజలు విజయవంతం చేయడంలో గొప్ప భాగస్వామ్యం వహించారని ప్రశంసించారు. మీడియా సహకారం మరువలేనిది అన్నారు. సరస్ కు మహిళా శక్తి మణులు వచ్చారు, విజయవంతంగా జరిగిందన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేశారని పేర్కొన్నారు. సరస్ ఆత్మ విశ్వాసానికి ప్రతీకగా నిలిచిందని చెప్పారు. జాతీయ స్థాయిలో మార్కెట్ కల్పించడం సరస్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇతర ప్రాంతాల

ఆహార అభిరుచులు ఇతర ప్రాంతాలకు పరిచయం చేయడంలో గొప్ప విజయం సాధించడం జరిగిందన్నారు. మధ్యవర్తులు లేకుండా డ్వాక్రా మహిళలు విక్రయించుటకు ఒక వేదికగా సరస్ నిలిచిందన్నారు. సరస్ లో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదుటకు దోహదం చేస్తుందని చెప్పారు. దాదాపు 14 లక్షల మంది సందర్శించారని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు నాణ్యమైన ఉత్పత్తులు తీసుకువచ్చారని, అది విజయవంతం కావడానికి దోహదం చేసిందన్నారు. ఇది గొప్ప ప్రేరణగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్ - పిల్లల ప్రవర్తనను గమనించండి

## డి.ఎస్.పి హనుమంతరావు




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** నేరాల నియంత్రణకు, ప్రజలకు రక్షణ పట్ల భరోసా కల్పించేందుకు కార్డెన్ సెర్చ్ దోహదం చేస్తుందని సత్తెనపల్లి డి.ఎస్.పి ఎం హనుమంతరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బృగబండ గ్రామములో ఆయన కార్డెన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. .అధికారులు సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను,అనుమానాస్పద మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో డి.ఎస్.పి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రశాంతంగా నిర్వహించేందుకు ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాల్లో సురక్షితమైన భద్రతను కల్పించడం కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్టివిటీ కార్యక్రమంలో భాగంగా కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనాలను తనిఖీ చేయడంతో పాటు



ఎలాంటి ఆధారాలు లేకుండా గ్రామంలో ఉన్న నూతన వ్యక్తుల సమాచారాన్ని సేకరించడం, గ్రామస్తులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అందుతున్న సేవలను వివరించడం, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం, సైబర్ క్రైమ్ వల్ల ప్రజలు మోసపోతున్న విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించి ఎవరు సైబర్ క్రైమ్ బారిన పడి మోసపోకుండా చూడడం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

### పిల్లల ప్రవర్తనను గమనించండి డీఎస్పీ స్థానికులతో మాట్లాడుతూ...

ప్రస్తుత సమాజంలో కళాశాల విద్యార్థులు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని తల్లిదండ్రులు ఇంటికి వచ్చిన తర్వాత



పిల్లల ప్రవర్తనను గమనించాలన్నారు.. వారు ఎవరెవరితో కలిసి తిరుగుతున్నారో ఆరా తీయాలన్నారు. విద్యార్థులు ద్విచక్ర వాహనాలు పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గొడవలు పడితే రౌడీషీట్ ఓపెన్ చేస్తామన్నారు. బైండోవర్ కేసులు నమోదు చేస్తామన్నారు. చట్టాలను అతిక్రమిస్తే అపరాధ రుసుము విధిస్తామని, రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఆస్తులను దప్తు చేసే అవకాశం కూడా ఉంటుందన్నారు. హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహన పై ప్రయాణం చేస్తామని గ్రామస్తులు చేత పోలీసులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్డెన్ సెర్చ్ లో సరైన పత్రాలు లేని 31 ద్విచక్ర వాహనాలను రెండు కత్తులను, ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి తెలిపారు. రూరల్ సీఐ హైమారావుతోపాటు, డివిజన్ పరిధిలోని మరో నలుగురు సీఐ లు, 90 మంది పోలీసు సిబ్బంది ఈ కార్డెన్ సెర్చ్ లో పాల్గొన్నారు.

# 22 నుండి భద్రావతి సమేత భావన ఋషి స్వామి వారి 46వ కళ్యాణ మహోత్సవ వేడుకలు



**మాచవరం మేజర్ న్యూస్ :** ఈనెల 22వ తేదీ నుండి 26వ తేదీ వరకు మాచవరంలో శ్రీ బద్రావతి సమేత భావన రుసి స్వామివారి 46వ కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన అధ్యక్షులు పులిపాటి చిన్న భాస్కరరావు సోమవారం తెలిపారు. 22న స్వామివారికి తెల్లవారుజామున 5 గంటలకు మంగళ స్నానము మరియు స్వామివారిని పెళ్ళికొడుకు అమ్మవారిని పెళ్లికూతురుగా అలంకరణ మరియు పూజా కార్యక్రమం 23న కలశ స్థాపన మరియు రాత్రికి గ్రామంలో ప్రభ ఊరేగింపు, 24న స్వామివారికి పూలు రాల్పుట అలాగే గ్రామంలో స్వామివారి నైవేద్య పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. 25న మాచవరంలోని మిషన్ బావి సెంటర్లో బద్రావతి సమేత భావనాలుసి స్వామి వారి కళ్యాణ వేడుకలు స్థానిక కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. అలాగే 26వ తేదీన పద్మశాలి సంఘం వారి ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కళ్యాణ వేడుకలకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని దేవస్థాన అధ్యక్షులు చిన్న భాస్కరరావు తెలిపారు.

# బాల్య వివాహం భవిష్యత్తుకు అంధకారం



## పల్నాడు జిల్లా మిషన్ వాత్సల్య , మిషన్ శక్తి సమన్వయకర్త డి.సంతోష కుమారి

**ముప్పాళ్ల మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చేసి చిన్నారుల భవిష్యత్తును అంధకారం చేయవద్దని పల్నాడు జిల్లా మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి సమన్వయకర్త డి సంతోష కుమారి అన్నారు. సోమవారం మండలంలోని దమ్మాలపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్థానిక అంగన్ వాడి పాఠశాలలో బాల్యవివాహాల నిర్మూలన- అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సందర్భంగా సంతోష కుమారి మాట్లాడుతూ... బాల్య వివాహాలతో చదువు, ఆటపాటలతో ఎదగాల్సిన బాలికలు ఆరోగ్యపరంగా, శారీరకంగా, మానసికంగా నష్టపోతారన్నారు. చిన్న వయసులోనే సంసార బాధ్యతలు మీద పడటంతో కుటుంబ కలహాలు, లైంగిక సమస్యలు ఎదురవుతాయని వివరించారు. 18 సంవత్సరాలు లోపు ఉన్న ఆడపిల్లలకు,21 సంవత్సరాలలోపు ఉన్న మగ పిల్లలకు వివాహం చేయటం చట్టరీత్యా నేరమన్నారు. అలా బాల్యవాహాలు చేసిన ఎడల రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని తెలియజేశారు. ఐసిడిఎస్ సిడిపిఓ పి శ్రీలత మాట్లాడుతూ ఎవరైనా బాల్యవాహాలు చేస్తున్నట్లయితే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి ఫోన్ చేయవలసినదిగా కోరారు. బాల్యవివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలనేదే లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.. ఇరుకుపాలెం సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ జి జయలక్ష్మి, డిసిపిఓ యూనిట్ నుండి సామాజిక కార్యకర్త జి జయరాజ్ , ఔట్రీచ్ వర్కర్ సిహెచ్ నానమ్మ, సిహెచ్ఓ ఎస్కె రహిమోన్, ఏఎన్ఎం సౌజన్య,నూర్జహాన్,అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు,కిషోర బాలికలు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

## రోటరీ క్లబ్ నరసరావుపేట, ఈశ్వర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్

# సంయుక్తంగా సర్వైకల్ కాన్సర్ వాక్సినేషన్ ప్రోగ్రాం






**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ నరసరావుపేట మరియు ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల యన్ఎస్ఎస్ యూనిట్ విభాగం సంయుక్తంగా సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం వాక్సినేషన్ క్యాంప్'ని నరసరావుపేటలోని లైఫ్ లైన్ హాస్పిటల్ నందు నిర్వహించామని రోటరీ క్లబ్ నరసరావుపేట ప్రెసిడెంట్ షేక్. కరీమ్ మొహిద్దీన్ తెలియచే శారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డా.యస్.వి. రామ్ ప్రసాద్ ప్రధాన అతిథిగా హాజరై ఈ సర్వైకల్ క్యాన్సర్ వాక్సినేషన్ ప్రోగ్రాంని ప్రారంబించారు.ఆయన మాట్లాడుతూ మహిళల్లో ఈ రకమైన గర్భాశయ క్యాన్సర్ చాలా ప్రమాదకరమైనదని తెలిపారు. చాలా వరకు అవగాహన లేమితోనే ఈ గర్భాశయ క్యాన్సర్ బారిన పడుతున్నారు.తగిన సమయంలో వ్యాక్సిన్ తీసుకోవడం మరియు స్క్రీనింగ్ పరీక్షల ద్వారా ఈ క్యాన్సర్ మహమ్మా రిని నివారించ వచ్చునని పేర్కొన్నారు. పేద వారికి విద్యావకాశాలు, దివ్యాంగులు మరియు మహిళల ఉన్నతి కోసం తమ రోటరీ క్లబ్ సంస్థ పనిచేస్తుందని రోటరీ క్లబ్ నరసరావుపేట ప్రెసిడెంట్ షేక్. కరీమ్ మొహిద్దీన్ తెలిపారు. మా రోటరీ క్లబ్ నరసరావు పేట తరపున సోమవారం నిర్వహించిన వాక్సినేషన్ ప్రోగ్రాంలో 809 చిన్నారులకు వాక్సినేషన్ వేయడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రోటరీ ఇంటర్నేషనల్ డిస్టిక్ 3150 గవర్నర్ ఎస్. రాంప్రసాద్, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ రవి వడ్లమాని,ఆర్ఐ 3011క్యాన్సర్ ఇనిషియేటివ్స్ డిస్టిక్ డైరెక్టర్ వందన భల్ల, డిస్టిక్ 3150 గవర్నర్ నామిని కే.ఎస్.ఆర్.కె. ప్రసాద్, ఫాస్ట్ గవర్నర్ కేపీ రంగారావు, ప్రాజెక్ట్ శక్తి పోగ్రామ్ చైర్మన్ పి.డి.జి. తాళ్ల రాజశేఖర్ రెడ్డి, లైఫ్ లైన్ హాస్పిటల్ అధినేత రొటీరియన్ డాక్టర్ పేరం రాజా నంద రెడ్డి, నరసరావుపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు షేక్. కరీం మొహిద్దిన్ పాల్గొ న్నారు. ముందుగా రోటరీ ఫౌండర్ పాల్ హరీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సెక్రెటరీ భవనం మునిందర్ రెడ్డి, ట్రెజరర్ కట్టమూరి ఆంజనేయులు, రోటరీ క్లబ్ డైరెక్టర్స్ ఎస్.కె. జిలాని మాలిక్, జమ్ముల రాధాకృష్ణ, మామిడి సుబ్బారావు, పాశం కృష్ణారావు, కపిలవాయి రమేష్ చంద్ర దత్తు, మెళ్ళచెరువు సుమిత్ర కుమార్, దివ్వెల రమేష్, కపిలవాయి రాజేంద్రప్రసాద్, పోటు అచ్యుత్, కొత్తూరి ఆంజనేయులు, సాతులూరి ప్రభాకర్, మురారి శెట్టి వెంకటేశ్వరరావు, అనిల్ హరినాథ్, డిస్టిక్ 3150 ఇన్నర్ విల్ ఫాస్ట్ చైర్మన్ హెచ్ వినీత్, ఇతర రోటరీ క్లబ్ నరసరావుపేట సభ్యులు, లైఫ్ లైన్ హాస్పిటల్ నరసరావుపేట హాస్పిటల్ సిబ్బంది, రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీ ఎం.శేషగిరిరావు, పి.యన్.సి.కె.ఆర్ నర్సింగ్ విద్యార్థులు, మామ్ కళాశాల ఫార్మసీ విద్యార్థులు మరియు ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

